


# స్వాగతం

మంచి ఎండకాలం.

ఎండ పెళపెళలాడుతోంది.

ఒక పిల్లకాకికి చాలా దాహమయింది.

ఎటుచూసినా ఎండిపోయిన గుంటలే.

నీటి బొట్టు కానరాలేదు.

ఎండలో ఎగిరీఎగిరీ అలసిపోతున్న తరుణంలో దానికొక కూజా కనిపించింది.

సన్నమూతి కూజా.

దొర్లించడానికి వీలులేని కూజా.

చిల్లి పొడిచేందుకు వీలుకాని కూజా.

దానిలో అడుగున ఎక్కడో నీళ్ళున్నాయి. వెంటనే అది చుట్టూ వెదికింది. గులక రాళ్ళకోసం. తన ముత్తాత మాదిరి. ఒక్కొక్కటిగా గులక రాళ్ళను తీసి, కూజాలో వేసింది. ఆశతో ముక్కుని తడుముతూ.

ఎన్ని వేసినా నీళ్ళుమాత్రం పైకిరాలేదు.

కూజా రాళ్ళతో నిండిపోయింది.

పిల్లకాకికి ఆశ్చర్యంవేసింది - "ఇదేంటి,ఇది తప్పెలా అవుతున్నది? తరతరాలుగా తల్లి పిల్లకు, పిల్లలపిల్లలకు చెప్పుకొస్తున్న ఈ కథ తప్పెలా అవుతున్నది?"

నీళ్ళ టబ్బులో కూర్చుని లేచిన ఆర్కిమెడిస్ చెప్పిన సూత్రాలు పనిచేయడం మానేశాయా?

ఏమో, తెలీదు. నీళ్ళు మాత్రం పైకి రాలేదంతే.

ఇలాంటి చరిత్రలు చాలానే ఉన్నాయి. చాలా కాలంక్రితం ప్రభుత్వాలు పంచిన పొగరాని పొయ్యిలు, కొంతకాలం క్రితం ఇజ్రాయల్ పద్ధతిలో చేసిన కార్పొరేట్ వ్యవసాయం, ఈ మధ్యకాలంలో నడుపుతున్న కార్పొరేట్ బడుల, కార్పొరేట్ ఆసుపత్రుల సౌకర్యం........

అయినా ఈ కాకికథకు కొత్తగా పుట్టిన పిల్లలు ఊఁ కొడుతూనే





# ఊరు ఊరు మాఊరు

*గానం: రాశి, శిరీష, మూడవ తరగతి, ప్రకృతి బడి, చెన్నేకొత్తపల్లి*



ఊరు ఊరు మాఊరు
ఊరి పక్కనే మాతోట
తోటలోన జామచెట్టు
చెట్టు మీద చిలకమ్మ
చిలక పేరు సీతమ్మ
సీత జడలో చేమంతి!

# చిమడకే చిమడకే

*గానం: రాశి, మూడవ తరగతి, ప్రకృతి బడి, చెన్నేకొత్తపల్లి.*

చిమడకే చిమడకే ఓ చింతకాయ
నువ్వెంత చిమిడినా నీ పులుపు పోదు
ఉడకకే ఉడకకే ఓ ఉల్లిపాయ
నువ్వెంత ఉడికినా నీ కంపు పోదు
ఎండకే ఎండకే ఓ వేపకాయ
నువ్వెంత ఎండినా నీ చేదు పోదు!





ఉన్నారు. తమ పిల్లలకు ఈ కాకమ్మ కథను చెప్పుకుంటూనే పోతున్నారు - గర్వంగా, ఏవో తెలివితేటల్ని అందిస్తున్నామన్న ఉత్సాహంతో-

గాలికి బరువుందని చూపాల్సిన బెలూన్ల ప్రయోగం మాదిరి-

అవి ఎప్పటికీ చూపవు; మనం ఆ ప్రయోగాన్ని 'చెప్పకుండా' ఉండనూ ఉండం. మళ్లీ ఒక సారి చూ(పి)స్తే చాలు - నిజం తెలిసిపోతుంది. అందుకే మనమెంతగా ఎరిగిన సత్యాలనైనా ఒక్కసారి ఇంకొంచెంగా పరీక్షించుకుంటే మంచిదేమో. శాస్త్రీయతని పుస్తకాల్లోనుంచి లేవనెత్తి ఇంకొద్దిగా జీవితాల్లోకి రానిస్తే నయమేమో. ఏమంటారు?

ఈ నెల కొత్తపల్లి పత్రిక పిల్లల సుకవి, కవికాకి, ధన్యజీవి, కీర్తిశేషులు జైసీతారాం గారికి అంకితం. శాస్త్రీయతను, సున్నితత్వాన్ని, ప్రకృతి సౌందర్యారాధనను రంగరించి ఆయన రాసిన బాలల గీతాలు అద్భుతాలు. కోకిలను కాదని కాకిని ఎంచుకున్న జైసీతారాంగారు నవంబరు పద్నాలుగున పుట్టారు. ఈ బాలల దినోత్సవం సందర్భంగా, కొత్తపల్లి ప్రచురణల తరపున, ఆయన స్వీయ రచనలతోటే ఆయనకో అక్షర హారాన్ని ఇద్దామని ఉన్నది. ఆయన స్వరాన్ని అందరూ వినేందుకు, చదివేందుకు, చూసేందుకు వీలుగా ఆయన గేయ సంకలనాన్ని ప్రత్యేకంగా ఇంటర్నెట్లో ఉంచుదామని

సంకల్పం. రఘుబాబు, మంచిపుస్తకం సురేష్ లు సేకరించి, జాగ్రత్తగా భద్రపరిచి, అందించిన ఈ అమూల్య రత్నం ఇక సుజనులందరిదీ కాగలదు. ఈ ప్రయత్నానికి మీ ఆశీస్సులు ఉంటాయని ఆశిస్తూ,

కొత్తపల్లి బృందం.





బాతూ బాతూ ఏమంటావ్?
క్వాక్ క్వాక్ క్వాక్
కప్పా కప్పా ఏమంటావ్?
బెకబెక బెకబెక బెకబెక
పాముా పాముా ఏమంటావ్?
బుస్ బుస్ బుస్!

# కోడీ కోడీ ఏమంటావ్

*గానం: సత్య లక్ష్మి, మూడున్నర సంవత్సరాలు*



పిల్లీ పిల్లీ ఏమంటావ్?
మ్యావ్ మ్యావ్ మ్యావ్
కాకీ కాకీ ఏమంటావ్?
కావ్ కావ్ కావ్
కుక్కా కుక్కా ఏమంటావ్?
భౌ భౌ భౌ
ఆవూ ఆవూ ఏమంటావ్?
అంబా అంబా అంబా
కోడీ కోడీ ఏమంటావ్?
కొక్కొరొకో కొక్కొరొకో కొక్కొరొకో
కోకిలమ్మా ఏమంటావ్?
కుహూ కుహూ కుహూ
మేకా మేకా ఏమంటావ్?
మే మే మే
గొర్రే గొర్రే ఏమంటావ్?
బే బే బే





# కన్నీళ్ల ఎర్రగడ్డ

*రచన: ప్రవల్లిక*

*ఊరు: N.N.P*

*సరోజినీ బాలల సంఘం*



అనగనగా ఒక ఊరు. ఆ ఊరిలో ఒక టమోట, ఒక ఎర్రగడ్డ, ఒక మిరపకాయ, ఒక ఐస్ క్రీం ఉండేవారు. వారంతా ప్రాణ స్నేహితులు. ఒకసారి వారంతా కలిసి ఒక జాతరకు బయలుదేరారు. వారంతా దారిలో పోతుండగా, ఒక సైకిల్ ఆయప్ప వచ్చి, టమోట కాయ మీదుగా సైకిల్ని పోనిచ్చాడు. తక్కిన ముగ్గురూ జరిగినదానికి చాలా బాధపడ్డారు, కానీ 'జరిగిందేదో జరిగింది' అని ముందుకు సాగారు.

ఒక చెరువు దగ్గరికి పోయి అందులో స్నానం చేద్దామని అందరూ కలసి అందులోకి దిగారు. చెరువు స్నానానికి వచ్చిన పిల్లవాడొకడు ఐస్ క్రీం ని చూడగానే దాని మీదికి దూకి చప్పరించేశాడు. తక్కిన రెండింటికీ చాలా బాధ కలిగింది. ఇక ఆ రెండే ముందుకు సాగాయి.

ఇంతలో బజ్జీలకోసమని మిరపకాయలు తీసుకపోతున్న పిల్లవాడొకడు దారిన పోయే మిరపకాయను చూసి దాన్ని తన సంచిలోకి వేసుకున్నాడు. ఇక ఎర్రగడ్డ మాత్రమే మిగిలిపోయింది.

'మిత్రులు లేని ఈ జీవితం నాకెందుకు?' అని అది చాలా బాధపడుతూ, జాతరను చేరి, గుడిలోకి వెళ్ళింది. 'ఏమి దేవుడా! నా మిత్రులందరినీ నాకు లేకుండా చేశారు ఈ మనుషులు? నాకు వారి మీద చాలా పెద్ద ప్రతీకారం తీర్చుకోవాలని ఉంది. అలాంటి వరాన్ని నాకివ్వు' అని దేవుడిని వేడుకుంది.

అంతలోనే దేవుడు ఎర్రగడ్డకు కనిపించాడు. 'సరే ఎర్రగడ్డా! నీకోరిక తీరుస్తున్నాను. ఇకమీదట నిన్ను ఎప్పుడైనా మనుషులు కోయగానే వాళ్ళ కళ్ళవెంబడి నీళ్ళు కారుగాక!' అని వరమిచ్చాడు. అందుకే, ఉల్లిపాయ తరిగేప్పుడు మనకు కళ్ళళ్ళో నీరుకారేది!



కొత్తపల్లి నవంబర్ 2008

# పారూ పారూ పేరేమి

*గానం: సమర, అశ్విని- రెండవ తరగతి, ప్రకృతి బడి, అనంతపురం జిల్లా.*



పారూ పారూ పేరేమి?
నా పేరు పార్వతి!
శారూ శారూ పేరేమి?
నా పేరు శారద!
నీరూ నీరూ పేరేమి?
నా పేరు నీరజ!
గోరూ గోరూ పేరేమి?
నా పేరు గౌరి!

# ఆవు ఆవు ఏమిస్తావ్

*గానం: పోతిరెడ్డి, రెండవ తరగతి డప్పు: పోతలయ్య, ఏడవ తరగతి.*




ఆవు ఆవు ఏమిస్తావ్?
తీయని పాలు నేనిస్తా
పాలు పాలు ఏమిస్తావ్?
పుల్లని పెరుగు నేనిస్తా
పెరుగు పెరుగు ఏమిస్తావ్?
మెత్తని వెన్న నేనిస్తా
వెన్న వెన్న ఏమిస్తావ్?
కమ్మని నెయ్యి నేనిస్తా



కొత్తపల్లి నవంబర్ 2008

# ఆడపిల్ల చదువు

*రచన: అశోక్, ఎనిమిదవ తరగతి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చెన్నేకొత్తపల్లి.*



అనగనగా ఒక గ్రామం. ఆ గ్రామంలో రామయ్య అనే ఆయన ఉండేవాడు. అతను కుండలు చేస్తూ తన కుటుంబాన్ని పోషించేవాడు. వారిది చాలా బీద కుటుంబం. రామయ్యకు ఒక కొడుకూ, ఒక కూతురూ ఉండేవారు. వారిద్దరినీ బాగా చదివించి ప్రయోజకుల్ని చేయాలని రామయ్య కలలు కనేవాడు. కొడుకు పదవ తరగతి పూర్తి చేయగానే వాడిని కాలేజీలో చేర్పించాడు. కానీ కొడుకుతోపాటు కూతుర్నీ చదువులకు పంపటం రామయ్యకు బరువనిపించింది. అంతేకాక, 'ఆడపిల్ల చదివి ఏమి చేస్తుంది' అని రామయ్య అభిప్రాయం. దాంతో అమ్మాయిని చదువు మాన్పించాడు.

అబ్బాయి కాలేజీకివెళుతూ, సినిమాలూ, షికారులకూ తిరిగి మొదటి సంవత్సరం తప్పాడు. రామయ్య బాధపడ్డాడు. రెండవ సంవత్సరమన్నా బాగా చదువుతాడేమోనని ఆశపడ్డాడు. ఈసారి అబ్బాయిగారు అన్ని పేపర్లూ తప్పాడు. బాగా చదివే కొడుకు ఇలా

అన్ని పరీక్షల్లోనూ తప్పడానికి గల కారణాల్ని విచారించి తెలుసుకున్న రామయ్య, ఇక లాభం లేదని కొడుకును చదువు మాన్పించాడు. అతనికి నాణ్యమైన కుండలు చేయటంలో మంచి శిక్షణను ఇప్పించాడు. వాటిని మంచి ధరకు అమ్ముకోవటం ఎలాగో కూడా నేర్పించాడు. అబ్బాయికి కష్టపడటంలోని తియ్యదనం తెలిసి వచ్చింది. ఇప్పుడు బుద్ధిగా ఇంటిపట్టున ఉంటూ పనీపాటా చూసుకుంటున్నాడు.

అయితే తన సంతానాన్ని చదివించలేకపోయాననే బాధ రామయ్యను అనునిత్యమూ బాధించింది. అమ్మాయినన్నా చదివించి ఉంటే ప్రయోజనం ఉండేది గదా అనుకునేవాడు. అయినా ఇప్పుడేమీ పరిస్థితి చేయిదాటిపోలేదు కనుక, అమ్మాయిని తిరిగి బడిలో చేర్పించాడు. అమ్మాయి చదువులో బాగా రాణించింది. త్వరలోనే మంచి ఉద్యోగమూ సంపాదించింది. రామయ్య ఆనందానికి అవధులే లేవు. ఇప్పుడు తన కొడుకూ పనిచేస్తున్నాడు; తన కూతురూ సంపాయిస్తున్నది!

అందుకే తల్లిదండ్రులంతా 'అమ్మాయేకదా' అని తక్కువగా అంచనా వేయకుండా కూతుర్లనీ చదివిస్తే ఎంతో సంతృప్తిని తమ సొంతం చేసుకోవచ్చు. తల్లిదండ్రులారా! మేల్కోండహోహోహోహోహో!





# కట్టెలు కొట్టరా శివ

*గానం: రాశి, శిరీష, పోతిరెడ్డి, మూడవ తరగతి, ప్రకృతి బడి, అనంతపురం జిల్లా.*

*డప్పు: పోతలయ్య, ఏడవతరగతి.*

కట్టెలు కొట్టరా శివ
కడుపు నొస్తాదవ్వా!
పిడకలు చేయరా శివ
పిక్కలునొస్తాయవ్వా!
నీళ్ళు తేరా శివ
కాళ్ళు నొస్తాయవ్వా!
చిప్ప తెచ్చుకోర శివ
తయారుగున్నానవ్వ!

# ఎవరూ ఎవరూ ఎగిరేది

*గానం: గణేశ్, మూర్తి, మూడవ తరగతి, చెన్నేకొత్తపల్లి, అనంతపురం జిల్లా. డప్పు: ఫోతలయ్య, ఏడవ తరగతి*

ఎవరూ ఎవరూ ఎగిరేది?
నేనే, నల్లని కాకమ్మ!
ఎవరూ ఎవరూ ఎగిరేది?
నేనే, తెల్లని కొంగమ్మ!
ఎవరూ ఎవరూ ఎగిరేది?
నేనే, పచ్చని చిలకమ్మ!



కొత్తపల్లి నవంబర్ 2008

# తెలివిలేని నక్క

*రచన: లక్ష్మి తొమ్మిదో తరగతి రాచూరు*

అనగనగా ఒక అడవి. ఆ అడవిలో ఒక నక్క. నక్క అంటే "జిత్తులమారిది" అని అందరికీ తెలుసు. కానీ ఈ అడవిలోని నక్క జిత్తులమారిదే కాక, మహా బద్ధకపు నక్క కూడానూ. కూర్చున్న చోటికే తిండి రావాలి, దగ్గరగా వచ్చిన జంతువులనే చంపి తింటుంది. ఒకసారి నాలుగైదు రోజులుగా దానికి తిండి దొరకలేదు. ఏ జంతువూ దొరక్క, ఆకలితో నీరసం వచ్చింది దానికి. ఇక నడవలేకపోయింది. 'ఇలాగే ఇంకో రెండు రోజులు తిండి దొరక్కపోతే నా పని అంతే' అనుకుంది నక్క.

ఇంతలో బలిసిన గాడిద ఒకటి అటుగా వచ్చింది. హాయిగా తన మానాన తను మేయసాగింది. నక్కకు గాడిదను చూడగానే నోరూరింది. నేనిక ఆకలితో చావనవసరం లేదు. దేవుడు నాకోసమే ఈ గాడిదను పంపించాడు అనుకుంది నక్క. పాపం గాడిద మాత్రం నక్కను ముందుగా చూడలేదు. తీరా దగ్గరికి వచ్చాక చూసింది. భయంతో వణికిపోయింది. 'ఇక నాకు చావు ఖాయం' అనుకుంది గాడిద.

కానీ గాడిద చాలా తెలివైనది. భయపడుతూనే ఒక ఉపాయం ఆలోచించింది. ఆ మరుక్షణం నుంచీ వెనక కాలుతో కుంటుతూ నడవసాగింది. బాధపడుతూ ఒకసారి మూలిగింది కూడా. ఇదంతా గమనించిన నక్కకు చాలా చాలా సంతోషమయింది. కుంటి గాడిద పారిపోలేదని నక్కకు మహా ఆశ కలిగింది. 'ఇక ఈ గాడిద నాచేతిలో చావడమూ, నాకడుపు నిండడమూ ఖాయం' అనుకుంటూ నిదానంగా నక్కుతూ గాడిదను సమీపించింది.

'ఏమిటి సంగతి, కుంటుతున్నావు?' అని అడిగింది. 'కాలిలో ఒక పెద్ద ఈతముల్లు గుచ్చుకుంది నక్క బావా! అబ్బా! ఒకటే బాధ' అని చెప్పింది గాడిద. 'అయితే ఎవరితోనయినా తీయించుకోలేక పోయావా?' అంది నక్క. 'చాలా మంది చూశారు, కానీ ఎవ్వరూ ముల్లును బయటికి తీయలేకపోతున్నారు నక్కబావా!' అన్నది గాడిద.

రానురానూ నక్కకు మహదానందమవ్వసాగింది. 'అయ్యో! అవునా! అయితే నీ బాధను నేను పోగొడతాను' అన్నది నక్క. 'ఎలా? ఎలా పోగొడతావు?' అని గాడిద అడిగింది. 'నేను ఇప్పుడే నిన్ను చంపి తింటాను . ఇక నీకు ముల్లుబాధ ఉండనే ఉండదు!' అన్నది నక్క ఉత్సాహంగా. 'అవునా! అయితే త్వరగా నన్ను చంపెయ్యి నక్కబావా! నాకీ ముల్లు బాధను త్వరగా తప్పించు' అన్నది గాడిద.





# కోడీ కోడీ వస్తావా

*గానం: శిరీష, గోవర్ధన్, మూడవ తరగతి, ప్రకృతిబడి, అనంతపురం జిల్లా. డప్పు: పోతలయ్య, ఏడవ తరగతి.*



కోడీ కోడీ వస్తావా, ఆడుకుందాం వస్తావా?
రాను రాను రామయ్యా, తీరికలేదు తీవయ్యా

కాకీ వస్తావా, ఆడుకుందాం వస్తావా?
రాను రాను రామయ్యా, తీరికలేదు తీవయ్యా

కుక్కా కుక్కా వస్తావా? ఆడుకుందాం వస్తావా?
రాను రాను రామయ్యా, తీరికలేదు తీవయ్యా

కోతీ కోతీ వస్తావా? ఆడుకుందాం వస్తావా?
రాను రాను రామయ్యా, తీరికలేదు తీవయ్యా

కోడీ,కాకీ, కుక్కా, కోతీ- ఏల రారు, ఏల రారు?
పోపోవయ్యా పుల్లయ్యా, బుద్ధిగ బడికి పోవయ్యా!

# నల్లనివాడు ఏడమ్మా

*గానం: పోతిరెడ్డి, రియాజ్, రెండవతరగతి, ప్రకృతిబడి, చెన్నేకొత్తపల్లి, అనంతపురం జిల్లా. డప్పు: పోతిరెడ్డి, ఏడవ తరగతి.*



నల్లని వాడు ఏడమ్మా?
మల్లెల మాటున చూడమ్మా
నంద నందనుడేడమ్మా?
బృందావనిలో చూడమ్మా
యశోద కొడుకు ఏడమ్మా?
యమునా తటిలో చూడమ్మా
వెన్న దొంగ ఏడమ్మా
రేపల్లెలో వెతుకమ్మా!





అనుమానంగానే నక్క గాడిద మీదకు రాబోయింది. అంతలో 'ఆగాగు నక్క బావా! ఒక్క క్షణం ఆగు- నా కాలిలో ఉన్న ముల్లు చాలా పెద్దది. నువ్వు నన్ను తినటంలో ఆ ముల్లు సంగతి మరిచిపోయినట్లున్నావు. ఆ ముల్లు నీ గొంతులో ఇరుక్కుందంటే ఇక నీ పని సరి! ముందు ముల్లును తీసేసి, ఆ తరువాత నన్ను హాయిగా ఆరగించు' అన్నది గాడిద. ఆ మాటతో నక్క కళ్ళు తెరుచుకున్నట్లైంది. 'అవును , ఆ ముల్లు నా గొంతులోకి పోతే నాకు చాలా ఇబ్బంది అయ్యేది. నాకా ఆలోచనే రాలేదు. చావబోయే గాడిద నాకు చాలా మేలు చేసింది' అనుకుంది. అయినా పైకి ఏమీ అనలేదు. నక్క ఇతరులను ఎప్పుడూ మెచ్చుకోదు కదా!.



'సరే, సరే. ఏదీ, ఆ ముల్లున్న కాలినిలా ఇవ్వు! ఆ ముల్లు సంగతి నేను చూస్తాను' అన్నదది. 'ఎందరో చూశారు, సరే నువ్వూ చూడు' అంటూ గాడిద కాలిని నక్కకు చూపింది. నక్కకు ఏమీ కనిపించలేదు. కళ్ళు నులుముకొని మరీ చూసింది. మరింత దగ్గరగా తన ముఖాన్ని పెట్టి చూడసాగింది. 'చాలా లోపలికి దిగింది నక్క బావా!' అన్నది గాడిద. నక్క ఆనందమే ఆనందం. ఎప్పుడెప్పుడు ముల్లును తీద్దామా, గాడిదను తిందామా అనే ఆలోచన తప్ప దానికి మరో ఆలోచనే లేదు. ముల్లును చూడటంలోనే లీనమైపోయింది. అదనుకోసం వేచి చూసిన గాడిద

సమయం రాగానే తన కాలిని సత్తువకొద్దీ జాడించింది. అంతే! నక్క బంతిలా గాలిలోకి ఎగిరిపోయింది. అంత ఎత్తు నుండీ నేలపై దభీమని పడ్డది. చుక్కలు కనిపించాయి దానికి. ఎక్కడి ఎముకలు అక్కడే పటపటా విరిగిపోయాయి. గాడిదేకదా అని తక్కువగా అంచనా వేసిన నక్కకు మంచి గుణపాఠమే లభించింది.





# అమ్మ మెతుకులు

*గానం: పోతిరెడ్డి, రెండవ తరగతి. డప్పు: పోతలయ్య, ఏడవ తరగతి.*



అమ్మ మెతుకులు చల్లింది
కాకి ఒకటి చూసింది
కావూ కావని అరిచింది
కాకుల మూకను రమ్మంది
ఆకలితీరా కాకుల గుంపు అన్నం మెతుకులు తిన్నాయి

అమ్మ గింజలు చల్లింది
అన్ని కోళ్ళను రమ్మంది
వచ్చిన కోళ్ళు గింజలకోసం
ఒకదాన్నొకటి తరిమినవి
కాకుల ఒద్దిక కోళ్లకు లేదని లోకులకంతా తెలిసినది.

# పద్మ భాను రారండీ

*గానం: భవ్య, శివలీల, రెండవతరగతి, ప్రకృతి బడి, చెన్నేకొత్తపల్లి, అనంతపురం జిల్లా.*

*డప్పు: పోతలయ్య, ఏడవ తరగతి.*



పద్మా భానూ రారండీ
పలకాబలపం తేతెండీ
అమలా విమలా లేలెండీ
అఆ ఇఈ రాయండీ
శాంతా కాంతా రారండీ
కా గుణింతాలూ వేయండీ
సీతా గీతా చూడండీ
చిన్నారి పాటలు పాడండి!





# వేలుగాడు

ఒక ఊరిలో రంగమ్మ, మల్లయ్య అనే ఇద్దరు దంపతులు నివసిస్తూ ఉండేవారు. పెళ్ళయి చాలా కాలం గడచినా వారికి సంతానం కలగలేదు. ఆ ఊరిలో ఈ మధ్య దొంగతనాలు ఎక్కువయ్యాయి. ప్రతీ రోజూ ఏదో ఒక ఇంటిమీద దొంగలు పడి నానా భీభత్సం సృష్టించేవారు. రంగమ్మనుకూడా దొంగల భయం రోజూ వెంటాడేది. 'ఒక్క కొడుకైనా ఉండి ఉంటే మాకెంత తోడుగా ఉండేవాడో కదా' అని తెగ బాధపడేది రంగమ్మ.

పిల్లలు కలగాలని రంగమ్మ ఎప్పుడూ శివుణ్ణి పూజించేది. పిల్లలు కావాలని ఆలోచన వచ్చినప్పుడల్లా తన చిటికన వేలిని చూసుకొని , ఈ వేలంత కొడుకైనా కలిగితే ఎంత బాగుండేదో అని భాధపడేది. ఆమె పూజలకు మెచ్చి శివుడు, ఆమె కోరిక ప్రకారమే ఆమెకో చిటికెనవేలంత కొడుకును ఇచ్చాడు! దంపతుల సంతోషానికి మేరలేదు. వాడికి వేలుగాడు అని పేరుపెట్టుకొని గారాబంగా పెంచుకోసాగారు.

ఒకనాడు మల్లయ్య తోటకి పనికి వెళ్ళాడు. మల్లయ్య వెళ్ళిన కాసేపటికి రంగమ్మ ఆయనకు చద్ది తీసుకపోవడానికని బయలుదేరింది. అది గమనించిన వేలుగాడు 'అమ్మా! నాన్నకు నేను

చద్ది తీసుక వెళతానే' అన్నాడు. అప్పుడేమో రంగమ్మ, 'నువ్వు చూస్తే చద్దిమూటంత కూడా లేవు, చద్దినెలా తీసుకెళతావు?' అని అడిగింది. అప్పుడు వేలుగాడు ఆలోచనలో పడ్డాడు. ఇంతలో అటుగా ఒక ఎద్దుల బండి పోవడం గమనించిన వేలుగాడు, 'అమ్మా! మన ఎద్దులను బండికి కట్టు, బండిలో తీసుకెళతాను' అన్నాడు బాధ్యతగా. అప్పుడు రంగమ్మ సంతోషించి నువ్వన్నది వేలంతేరా నాన్నా! కానీ నీ బుర్ర మాత్రం కొండంతరా బాబూ అని వాడిని నిమిరి, చద్దిని బండిమీద పెట్టి బండి కట్టి పంపించింది.



వేలుగాడు పొలం దారి గుండా పోసాగాడు. ఇంతలో అటుగా నలుగురు దొంగలు వచ్చారు. దూరంనుండి చూస్తే బండిలో ఎవ్వరూ కనిపించలేదు కానీ దగ్గరికి వెళ్ళాక వేలుగాడిని చూసి ఆశ్చర్యపోయారు. నలుగురు దొంగలలో ఒకడికి వేలుగాడి రూపం చూడగానే ఒక ఆలోచన కలిగింది. వాడు మిగిలిన దొంగలతో ఇలా అన్నాడు: 'ఒరేయ్! వీడయితే చాలా సులభంగా ఎవరింట్లో ఎంత సొమ్ముండేదీ కనుక్కోగలడురా!' అన్నాడు. 'వీడ్నిమనం తీసుకుపోతే మన పనికి వీడు చాలా ఉపయోగ పడతాడు' అని వాళ్ళంతా ఆశ పడ్డారు.

'ఈ ఆలోచనేదో బాగుందే' అనుకున్న దొంగల నాయకుడు కూడా, 'ఒరేయ్! వేలుగా, నువ్వు మాతో వస్తావా?' అని అడిగాడు.





పడిపోయాడు. రక్షించండి! కాపాడండి!' అని అరవడం మొదలుపెట్టింది. కానీ ఆ బుడుగు పిడుగులో మాత్రం చలనం లేదు- 'ఊరుకోవే అమ్మా! నీళ్ళలో పడితే ఇంతలా అరవటం ఎందుకు? రేపు కుళాయిలో వస్తాడులేమ్మా నాన్న! ఇప్పుడు ఏడుపాపు!' అన్నాడు వాడు.

చెప్పాడు. తిరుపతి వచ్చింది. అందాకా నోటినిండా నమిలి ఉంచుకున్న నములునంతా ఎక్కడుమ్మాలా అని ఎర్రబొమ్మకోసం వెతుకుతున్న రంగన్నకి, ఎదురుగుండా ఒక ఇంగ్లీష్ మహిళ కనిపించింది. ప్రయాణంలో బాగా అలసి ఉన్నదేమో, ఆమె అక్కడే ఒక గోడకు తలను ఆన్చి, నోరు తెరిచి మరీ నిద్రపోతున్నది. చూసేందుకు ఎర్రగా, బొమ్మలాగానే ఉన్నది. ఇంకేముంది? రంగన్న ముందుకు దూకి తన పని కానిచ్చాడు! విధి బలీయం, ఆ తరువాత రంగన్నకేమైందో ఎవ్వరికీ తెలీదు, నాక్కూడా!

2. ఆదివారం సాయత్రం ఒక కుటుంబం పిక్నిక్కి వెళ్ళారు. చెరువులో బోటు షికారుకెళ్ళారు. ఇంతలో పిల్లవాడి ఐస్ క్రీం నీళ్లలోకి పడిపోయింది. 'అమ్మా! ఐస్ క్రీం నీళ్లలో పడిపోయిందమ్మా' అని ఏడుపు మొదలెట్టాడా పిల్ల పిడుగు. 'బయటికెళ్ళాక మరోటి కొనిస్తానులేరా' అని బాబుకు నచ్చచెప్పే ప్రయత్నం చేసింది తల్లి. 'నాకదే కావాలి, అంతే- అదే కావాలి' అని పిల్లాడు పట్టుబట్టాడు. అబ్బాయి ఎంతకీ వినకపోయేసరికి, 'అదే ఐస్ క్రీం రేపు మనింటికి కుళాయిలో నీళ్ళతోపాటుగా వస్తుందిలే బాబూ!' అని నమ్మబలికిందావిడ. వాడు ఏమనుకున్నాడో, ఏమో ఏడుపు మానాడు. అదే కుటుంబం మర్నాడూ పడవ షికారుకొచ్చారు. ఆ రోజు పొరపాటుగా ఆ పిల్లవాడి తండ్రి కాలుజారి నీళ్లలో పడిపోయాడు. తల్లి కంగారుగా 'అయ్యో! నా భర్త! నీళ్ళలో





అందుకు మన వేలుగాడు 'ఓఁ, వస్తాను, కానీ నేనిప్పుడు మా నాన్నకు చద్ది తీసుకు పోతున్నాను. అక్కడ మా నాన్నను మీరడగండి. నాన్న ఒప్పుకుంటే వస్తాను. రండి, బండి ఎక్కండి! మా నాన్న దగ్గరకు తీసుకు పోతాను' అని వాళ్ళను బండిలోకి ఎక్కించుకున్నాడు. పొలాన్ని సమీపించాక, 'అదిగో అక్కడ కనిపిస్తున్నాడే! ఆయనే మానాన్న. వెళ్ళి అడగండి' అన్నాడు. అప్పుడు దొంగలు వేలుగాని తండ్రి దగ్గరికెళ్ళి 'అయ్యా! మేము వేలుగాడిని కొనాలనుకుంటున్నాము. ఎంతకావాలో అడగండి' అని అడిగారు. అప్పుడు మల్లయ్య 'అయ్యో! లేదు,లేదు! నా ఒక్కగానొక్క కొడుకుని నేను అమ్మదలుచుకోలేదు!' అంటూ వేలుగాడ్ని తన చేతుల్లోకి తీసుకున్నాడు. వేలుగాడు వాళ్ల నాన్న చెవి దగ్గరికి వెళ్ళి "నాన్నా నన్ను వీళ్లకు అమ్మెయ్యి. సాయంత్రం అయ్యే సరికి నేను ఇంటికి చేరుకుంటాను' అన్నాడు గుసగుసగా.

కొడుకు మాటలు విన్న మల్లయ్య వాడిని దొంగలకు ఐదువేల రూపాయలకు అమ్మేశాడు. దొంగలు వేలుగాన్ని తీసుకొని ఊళ్ళోకి వెళ్ళారు. 'ఇదిగో వేలుగా! నువ్విప్పుడు ఎవరింటిలో ఎంత ధనం ఉందో చూసిరావాలి' అని చెప్పారు. 'సరే'నని వేలుగాడు వాళ్ళ అమ్మ దగ్గరికి వెళ్ళి 'అమ్మా! దొంగలను పట్టుకొనే సమయం వచ్చేసింది. అందుకు నాకు నీ సహాయం కావాలమ్మా' అని అడిగాడు. విషయమంతా చెప్పాడు. ఇద్దరూ కలసి ఒక పథకం తయారు

చేశారు.

పథకం ప్రకారం బాగా ధనమున్న ఇంటిని ఒకదాన్ని దొంగలకు చూపాడు వేలుగాడు ఆ రాత్రికే వాళ్ళు ఆ ఇంటిలో దోపిడీ చెయ్యాలనుకున్నారు. బాగా చీకటి పడ్డాక వేలుగాడు వాళ్లను ఆ ఇంటి దగ్గరికి తీసుకుపోయాడు. దొంగలంతా మిద్దెపైనున్న గవాక్షం ద్వారా ఇంటి లోనికి ప్రవేశించారు. వారలా లోనికి వెళ్ళగానే తలుపు వెనకనే ఉన్నరంగమ్మ చప్పుడు కాకుండా తలుపును తీసి బయటకు వచ్చి, తలుపుకు బయటినుండి గొళ్ళెం పెట్టేసింది. పెరట్లోనుండి చూస్తున్న మల్లయ్య ఇంటిపైకెక్కి గవాక్షాన్ని కూడా మూసేశాడు. ముందుగానే సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే వచ్చారు. ఊరికి పెద్ద బెడదయిన నలుగురు దొంగల్నీ పట్టి జైల్లో వేశారు. ఊరంతా వేలుగాడ్ని మెచ్చుకొన్నారు. రంగమ్మనూ, మల్లయ్యనూ అభినందించారు.





# సరదా కథలు

*రచన:జగదీష్ కోగిర ఇంటర్ రెండవ సంవత్సరం*

1. ఒకసారి పల్లెటూరి రంగన్న తిరుపతికి బయలుదేరాడు. అతనెప్పుడూ బయట తిరిగి ఎరుగడు. పైగా మహా మొరటుగాడుకూడా. అతనికి తాంబూలం నమలడం అలవాటుండేది. ప్రయాణానికి బయలుదేరుతూ ఒక కట్ట ఆకులూ, డబ్బా నిండా సున్నం, తిత్తినిండా వక్కపొడీ, పొగాకూ పెట్టుకున్నాడు. రైలెక్కాడు. కిటికీ సీటు దొరకలేదు. ఇక మనవాడు పని మొదలుపెట్టి, రైలులోనే ఉమ్మటం మొదలుపెట్టాడు. అందరూ అతన్ని అసహ్యించుకున్నారు; కానీ అదంతా అతనికేమీ అర్థంకాలేదు. తనపని తానుచేసిచేసి, తనపక్కనున్న స్థలాన్నంతా ఎర్రగా అలికినట్టు చేసేసాడు. ఇంతలో రైల్వే ఉద్యోగి ఒకాయనొచ్చి అక్కడి పరిస్థితిని గమనించి, రంగన్నను మందలించాడు. రంగన్న చాలా బాధపడ్డాడు. అతని బాధను గమనించిన మరో మొరటోడు 'ఇలా ఎక్కడ పడితే అక్కడ తాంబూలం నమిలి ఉమ్మరాదట. స్టేషన్లో ఒక పెద్ద ఆడబొమ్మ నోరుతెరిచి ఉంటుంది. అక్కడ, ఆ బొక్కలోకి ఉమ్మాలట. ఈ సంగతి ఇలాగే నాకొకాయన చెప్పాడు' అని

పల్లెకు ఎగిరిపోయింది. రెండు రోజుల్లో జ్వరం నయమైంది. ఆపైన ఇక కాకికి పట్నం వెళ్ళాలనే ఆలోచనే రాలేదు.





# కాకి గోల

రచన : నారాయణ



ఒక ఊరి మధ్యలో ఉన్న రావి చెట్టుమీద ఒక కాకిజంట నివసిస్తూ ఉండేది. రోజూ ఊళ్ళోకి పోవడం, అక్కడా, ఇక్కడా పడిఉండే పండ్లనూ, కాయకూర ముక్కల్ని, ఎలుకల వంటి జీవాల్నీ పట్టుకొని తినటం వాటి దినచర్యలో బాగంగా ఉండేది. మిగిలిన కాకుల మాదిరి, అవి, చిన్న పిల్లల్ని బెదిరించడం, వాళ్ల దగ్గరున్న తిండిపదార్థాల్ని లాక్కోవటం వంటివి చేసేవికాదు.

ఈ కాకుల ప్రశాంత జీవనం ఒక కోతి కారణంగా అస్తవ్యస్తమైంది. కొత్తగా ఎక్కడనుండో ఊళ్ళోకి వచ్చిన ఈ కోతికి హడావిడి, గందరగోళాలంటే మహా ప్రీతిగా ఉండేది. అది రోజుకో చెట్టును మారుస్తూ చివరికి కాకుల జంట ఉంటున్న రావిచెట్టునే తన నివాసంగా ఎంపిక చేసుకుంది. కాకులు ఎంతో శ్రమ పడి కట్టుకున్న గూడును అది చిందరవందర చేసేసింది. ఎవరైనా ప్రేమకొద్దీ కాకులకు ఏమైనా ఇవ్వబోతే అది మధ్యలోకి వచ్చి దూకి, వారిని

భయభ్రాంతుల్ని చేసి, వాటిని లాక్కుపోయేది.

కాకి జంట తమ కష్టాల్ని మిగిలిన కాకులకి చెప్పుకొని కంటతడి పెట్టుకున్నది. కానీ అవి మాత్రం ఏమిచేస్తాయి, ఓదార్చడం తప్ప? " కష్టాలు ఎంతో కాలం ఉండవు, పైవాడున్నాడు" లాంటి ముచ్చట్లు చాలా చెప్పాయి; కానీ కష్టాలు తీర్చే మార్గం మాత్రం ఎవ్వరికీ కానరాలేదు.

రానురానూ కాకుల కష్టాలు ఎక్కువయ్యాయి. కాకులన్నింటికీ ఇప్పుడీ బెడద పట్టుకున్నది. ఇక వాటికి ఇప్పుడీ సమస్య తీర్చుకోక తప్పనిదయింది. రోజూ అవన్నీ రావి చెట్టుమీదికి చేరుకొని చర్చిస్తున్నాయి. మొదట్లో ఏడెనిమిదికాకులు చేరేవి, ఇప్పుడు వందల సంఖ్యలో కాకులు - అన్నీ గోలగోలగా, గజిబిజిగా అరుస్తున్నాయి; మాట్లాడుతున్నాయి. కోతిమీద తమకున్న కోపాన్ని వ్యక్తం చేస్తున్నాయి. గతంలో ఉండిన నిశ్శబ్దం ఇప్పుడక్కడ లేదు.

శాంతి వెనక దాగిన అశాంతి ఇప్పుడు ముసుగును చీల్చి బయటికి వస్తున్నది.

కొన్ని ముసలికాకులు కోతికి ప్రేమగా చెబుతున్నాయి - అడవిలోకి పొమ్మని.

కొన్ని కోతికి అడవిలోంచి నేరేడుపళ్ళు తెచ్చి ఇవ్వటం మొదలు





పొగవాసనలు. ఎక్కడైనా వాలదామంటే జనాలు అడ్డం వస్తున్నారు. ఎక్కడా కాకి వాలేంత చోటుకూడా దొరకటం లేదు. ఆశగా అది చెట్టుకోసం చూసింది. చెట్టుపైన వాలడానికి చాలా దూరమే వెళ్ళాల్సి వచ్చింది. సాయంత్రమయింది, రాత్రయింది. జనాలే జనాలు. అక్కడ కాసేపూ, ఇక్కడ కాసేపూ వాలి దొరికినవేవో తిన్నది. చాలా అలసిపోయి వొళ్లుమరచి నిద్రపోయింది. కానీ కాసేపటికే అది మేలుకోవాల్సి వచ్చింది. అక్కడ కోడిపుంజులు కూసి మనుషులను లేపడానికి బదులు, మనుషులే కోళ్ళను లేపేటట్టున్నారు. ఎప్పుడు నిద్రపోయారో, ఎప్పుడు లేచేశారో, తెలీటం లేదు. నిద్రపోదామన్నా కాకికి నిద్రరానివ్వటం లేదు అక్కడి శబ్దాలు! తట్టుకోలేక, కాసేపటికి అదీ లేచి రోజువారీ పనిలోకి దూకింది. రోజంతా ఏం చేస్తున్నదో తెలీలేదు, కానీ సమయం మాత్రం గడిచిపోతున్నది!

ఇలా కొంత కాలం గడచింది. కాకికి ఇప్పుడు నిజమైన పట్నం కనిపిస్తోంది. అక్కడ దొరికే ఎలుకలంటే వెగటు పుట్టింది. అవన్నీ ఇప్పుడు కంపుగొడుతున్నట్లు తోస్తున్నాయి. చెత్తబుట్టలు, మురికి గుంటలు వికారం అనిపించ సాగాయి. సరిగ్గా అప్పుడే దానికి జ్వరం వచ్చింది. పల్లెలో అయితే వేపకాయల గుజ్జుతినగానే జ్వరం నయమయేది. అక్కడ దానికి వేపచెట్టు దొరకటమే గగనమయింది. ఆ దుమ్ము, పొగల మధ్య మందు మొక్క ఒక్కటీ కనబడలేదు. 'ఇక ఒక సారి పల్లెకు వెళితే బాగుండును' అనిపించింది కాకికి. మెల్లిగా

పట్న వాసం గురించి? అయినా నీలాంటి అవివేకికి చెప్పిన నాది బుద్ధి తక్కువ. వస్తానమ్మా తల్లీ!' అని చిర్రుబుర్రులాడుతూ ఎగిరిపోయింది. సాయంత్రానికి పట్నం చేరుకుంది. ఆ రాత్రికది అక్కడే ఎక్కడో పడుకున్నది.

తెల్లవారింది. దగ్గరలోని రైల్వేస్టేషనుకు ఎగిరింది కాకి. అక్కడదానికి బోలెడన్ని కాకులు కనిపించాయి. కానీ అవి పల్లె కాకుల్లా దీన్ని పిలవటం లేదు. దేనికవి వాటి పనులు చేసుకుంటున్నాయి. కాకులే కాదు, బోలెడన్ని పందికొక్కులూ కనిపించాయి. దానికి పట్టరాని సంతోషం కలిగింది. చచ్చి పడిఉన్న పంది కొక్కుల్ని కడుపునిండా తిని, ఇతర ప్రాంతాలను చూద్దామని పట్నంపైకి ఎగిరింది. చాలా తిరిగింది. రైల్వే స్టేషన్లూ, బస్టాండులూ, మార్కెట్లూ, వీధులూ, సందులూ, గొందులూ అన్నీ తిరిగింది. అది వెళ్లిన ప్రతీ చోటా దానికి ఆహారం బాగా లభించేటట్టుంది. ఎక్కడ చూసినా చెత్తకుప్పలు బాగానే ఉన్నాయి. వీధులలోని మురికి కాలువలలో ఎలుకలు చాలానే ఉన్నాయి. అబ్బో ఎంత పెద్ద పట్నమో! ఎంతదూరం ఎగిరినా పట్నమే. ఇక్కడ నివసించడానికేం కొదవలేదు' అనుకున్నది కాకి.



ఆ సరికి కొత్త మోజులో కాకి చాలానే తిరిగింది. అయినా అప్పటికి సమయం ఇంకా ఏడు గంటలే. ఇక మొదలయింది వాహనాల హోరు! ఎక్కడ చూసినా జనాలే జనాలు. వాహనాల చప్పుళ్ళు,





పెట్టాయి.

కొన్ని కోతిని బెదిరిస్తున్నాయి, అవమానిస్తున్నాయి.

కొన్ని కాకులు కోతిపై దాడి చేయడం మొదలుపెట్టాయి.

కాకి గోల ఎక్కువైందని మనుషులు కర్రలు పట్టుకొని వచ్చి కోతిని తరమసాగారు.

కోతికి బెడద ఎక్కువనిపించింది. ప్రాణానికి అపాయమేమో అనిపించింది. అడవిలో నేరేడు పళ్ళు, కలవి కాయలూ, బలిజ పళ్ళూ రుచిగా అనిపించసాగాయి.

ఒక రోజు సాయత్రం ఇక కోతి ఊళ్ళో కనిపించలేదు.

కాకుల జీవితాలు తిరిగి గాడిలో పడ్డాయి.

# పల్లె కాకి

*రచన: మంజునాథ్, కొత్తపల్లి బృందం.*

*పల్లెకాకులు పల్లెల్లోనే ఉండగలవు. వాటికి పట్నాలు నచ్చటం కష్టం. మంజునాథ్ పల్లెకాకి అలాంటిదే అనిపిస్తుంది. దానికి పట్నపు భోగాలు వెగటు అయ్యాయి. అన్ని కాకులూ పల్లెవే కానక్కర్లేదు- పట్నం కాకులకు పల్లెలు నచ్చకపోవచ్చు; శ్రమ అనిపించవచ్చు. లోకో భిన్న రుచి: అనుకోవాలేమో. ఏమైనా కాకి కాకే, గనక ఈ కాకి కథా మీ సన్నిధికి-*

పల్లె కాకికి బోరుకొట్టింది. పట్నం మీదికి మనసు మళ్ళింది. అక్కడ దొరికే మాంసపు ముక్కలూ, స్వీట్ల దుకాణాల బయట పడేసే స్వీటుముక్కలూ, మార్కెట్లలో దొరికే కూరగాయల ముక్కలూ మొదలైన వాటిని గూర్చి ఎప్పుడో విన్న మాటలన్నీ దానికిప్పుడు గుర్తుకు వచ్చి, పట్నమంటే విపరీతమైన మోజుపుట్టింది.

ఆ ఆలోచనరాగానే దానికి పల్లెటూరిమీద ఏవగింపు కలిగింది. ఈ పల్లెలో ఏముందని, ఇక్కడుండాలి? ఇక్కడేమీ లేదు. సుఖమైన జీవితం గడపాలంటే 'పట్నమే నయం ' అని తనకు తానే చెప్పుకుని పట్నంవైపుకు ఎగిరింది. పల్లె పొలిమేరలోకి వెళ్ళగానే, దున్నుతున్న రేగడి మడిలో పురుగులను ఏరుకొని తింటున్న కాకుల గుంపు ఒకటి కనిపించింది. ఎలాగూ వెళుతున్నాను కదా, ఓసారి మావాళ్ళని





మాట్లాడించి వెళదామనుకొని మడిలో వాలింది. మిగిలిన కాకులన్నీ అది రావటం చూసి కావు కావుమని పిలిచాయి.

అప్పుడు ఈ కాకి అన్నది: "నేను ఇక్కడికి ఊరికే తినడానికి రాలేదు. ఎప్పుడూ ఒకటే తిండి గోల తప్ప, ఇక్కడ ఇంకోటి ఉండదు. అందుకే నేను పట్నం వెళుతున్నాను" అని. అదివిన్న కాకులు దానివైపు అదోలాగ చూశాయి. అప్పుడు ఆ గుంపులోని ముసలి కాకి ఒకటి 'బంగారంలాంటి చోటునొదలి పట్నం వెళ్ళడమేమిటి? నీ అవివేకం కాకపోతే?' అన్నది.

అప్పుడు ఈ కాకి 'ఒసేయ్! ముసలిదానా, నీకేమి తెలుసని నన్ను అవివేకి అంటున్నావే? ఇక్కడేముందని ఉండాలే? ఎప్పుడూ ఈ నేలలోని పురుగులను ఏరుకు తినడం, లేకపోతే ఆ చెట్లపైన వాలి, ఆ పల్లె జనం ఎప్పుడు నాలుగు ముసర మెతుకులు చల్లుతారా అని కాచుకుకూర్చోవడం తప్ప?' అన్నది కోపగించుకుంటూ.

ఆ మాటలకు బదులిస్తున్నట్లు ముసలి కాకి , 'నీకేదో పట్నం మోజు పట్టినట్టుంది. ఇలాంటి ఆలోచనలు మనుషులకే వస్తాయి. 'చేసుకున్నమ్మకు చేసుకున్నంత ' అని, అనుభవిస్తావులే' అన్నది.

ఆ మాటలకు కాకమ్మకు చిర్రెత్తుకొచ్చింది. 'ఏమిటీ! నా మాటలూ, ఆలోచనలూ మనుషుల్లాంటివిగా ఉన్నాయా? 'గాడిదకేమి తెలుసు గంధపు చెక్కల వాసన' అని, నీలాంటి ముసలిదానికేం తెలుస్తుంది,